గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 28-02-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-02-28 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-03-01 | 2022-03-02 | 2022-03-03 | 2022-03-04 | 2022-03-05 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 5.0 | 18.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 34.2 | 34.7 | 34.5 | 34.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.8 | 18.2 | 18.8 | 19.3 | 19.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 73 | 75 | 82 | 84 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 44 | 45 | 42 | 45 | 48 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 5.0 | 5.0 | 6.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 110 | 90 | 70 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 7 | 7 | 7 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమిథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు నివారణగా థయోడికార్బ్ 1.5-2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు ఎక్కువయ్యి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1.5 – 2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో నీలి పెంకు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరపలో పైముడుత మరియు క్రింది ముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |